# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

శుక్రవారం,ఏప్రిల్,17,2026

పేజీలు : 8


### మచ్చుపేటలో గ్రామంలో చిన్నయ్య-పెద్దయ్య విగ్రహ ఆవిష్కరణ

ముత్తారం,ఏప్రిల్16(ప్రజాదర్బార్)ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో శ్రీశ్రీ చిన్నయ్య-పెద్దయ్య దేవుళ్ల దేవాలయ నిర్మాణం మరియు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని తెలిపారు. శ్రీ చిన్నయ్య-పెద్దయ్య స్వామివార్ల ఆశీస్సులతో మంథని ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో,సుభిక్షంగా జీవించాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

# మండల స్థాయి ప్రజాపాలన ప్రగతి సమావేశం
# గ్రామాభివృద్ధిపై కలెక్టర్ దిశానిర్దేశం

## - 99 రోజుల ప్రణాళిక వేగవంతానికి అధికారులకు ఆదేశం-ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష-తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టం-వంద పడకల ఆసుపత్రి పనుల పరిశీలన





పాలేరు ఆర్సీ ఏప్రిల్ 16 ప్రజాదర్బార్ న్యూస్ పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న అనంతరం, పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తే గ్రామాల్లో సమగ్ర మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానిక నాయకత్వంతో సమన్వయం పెంచుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై సమీక్ష చేస్తూ జిల్లాలో లక్ష్యంగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కూసుమంచి మండలంలో మంజూరైన ఇళ్లలో ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ పథకాలు అర్హులందరికీ సక్రమంగా చేరేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక యువతకు విద్యావకాశాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. పనుల్లో నాణ్యత, గడువు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. కూసుమంచి మండలంలో అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా భూ సర్వే, రిజిస్ట్రేషన్, మ్యాప్ జనరేషన్ వంటి సేవలు ఒకే వ్యవస్థలో సమన్వయంగా అందించబడుతున్నాయని తెలిపారు. రైతులు ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని అన్నారు. అన్ని భూ సంబంధిత దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా చేరితేనే ప్రజా విశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, తహసీల్దార్ దొడ్డ సైదులు, భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, మండల వ్యవసాయ అధికారి ఆర్ వాణి, ఉద్యానవన శాఖాధికారి అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐ సి డి ఎస్ ఉమా, పిహెచ్సి వైద్యాధికారి సాయికుమార్, మండల పశు వైద్యాధికారి నీలాకాంత్,వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి :జిల్లా కలెక్టర్

ఆసిఫాబాద్ : ప్రజాదర్బార్ :ఏప్రిల్ 16, 2026;ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తో కలిసి జిల్లాలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆరోగ్య సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. రానున్న రోజులలో ఎండ తీవ్రత మరింత అధికమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు బయటకు వెళ్ళకూడదని, ఒకవేళ వెళ్లవలసి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీల వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు వివరించాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా నివారించాలని, గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆకాంక్షిత బ్లాక్, జిల్లా కార్యక్రమంలో భాగంగా గర్భిణీల వివరాలను 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేలా మెరుగైన చికిత్సలు అందించాలని తెలిపారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మనోధైర్యం కల్పించి చికిత్స అందించాలని తెలిపారు. మాతా శిశు మరణాలు లేకుండా వైద్యులు చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి వి టి జి గ్రామాలలో నెలకు 2 సార్లు వైద్య బృందం సందర్శించాలని, గిరిజనులలో మధుమేహం, రక్తపోటు ఉన్న వారిని గుర్తించి అవసరమైన చికిత్స, మందులు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# అవగాహనతోనే మార్పు సాధ్యం..."వేగం కన్నా ప్రాణం మిన్న...
# ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు..

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అదనపు డీజీ..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16: రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే అవగాహనతోనే సాధ్యమని.. వేగం కన్నా ప్రాణం మిన్న అన్న విషయాన్ని వాహనదారులు గమనించాలని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్ అన్నారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గురువారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ వినూత్న చర్యలు చేపట్టింది. అతివేగంతో జరిగిన ప్రమాదానికి గురైన కారును ప్రజలకు కనిపించే విధంగా గుడిహత్నూర్ సమీపంలో ఏర్పాటు చేసి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్ చేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొన్నారు. అదేవిధంగా భారీ వాహనాలకు వెనుక భాగంలో ప్రభుత్వం ఆమోదిత ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లను అతికించారు. వీటి ద్వారా ఎంత దూరం నుండి అయినా రేడియం స్టిక్కర్ల పై లైట్ పడినట్లు అయితే అవి మెరుస్తూ రోడ్లపై ఉన్న వాహనాలను, వాహనదారులను కనిపించే విధంగా ప్రతిబింబిస్తాయనీ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అవగాహన ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వేగం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ విధంగా ప్రమాదానికి గురైన కారును ప్రదర్శనగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ముఖ్యంగా ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకాశాలు అధికమవుతాయని హెచ్చరించారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను జిల్లా పోలీసు శాఖ, సోమ హైవే సంస్థల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పరిపాలన అదనపు ఎస్పీ పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సోమ సంస్థ సిబ్బంది, ఇచ్చోడా సీఐ సిహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భుత్వ పాఠశాలలో చేరికలు పెంచేందుకు బడిబాట కార్యక్రమం

పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 16 ప్రజా దర్బార్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడం, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా కూసుమంచి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం కూసుమంచి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు "ప్రతి పిల్లవాడు బడికి వెళ్లాలి", "ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య" వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నట్లు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) రాయల వీరస్వామి మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తు బంగారు మయం చేయాలని కోరారు. అలాగే ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు సహకరించాలని, విద్యతోనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

## -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి: డివిజన్ గోపినగర్ లో స్థానిక పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తూ మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం సమీపంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, వికారాబాద్ జిల్లా మాజీ జెడ్ పి ఛైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం నేటి సమాజానికి ఎంతో అవసరమని.. అణగారిన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ.. కులరహిత మరియు వివక్ష లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చెయ్యాలన్నారు. స్థానిక ప్రజలకు ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి అందరికి అందుబాటులో ఉండే విధంగా తన సొంత ఖర్చులతో అన్ని హంగులతో భవనం నిర్మించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరుతో భవనం అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆయన కలలుగన్న సామాజిక న్యాయం, సమానత్వం కలిగిన భారతదేశాన్ని నిర్మించడమే మనం ఆ మహనీయునికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ అంబేద్కర్ భవన్ జన చైతన్య ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు సభ అధ్యక్షులు బజర్ఘాట్ రమేష్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పద్మరావు, గఫూర్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సాయన్న, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా, మహేష్ చారీ, అలీ, ముంతాజ్ బేగం, రాంచందర్, షైబాజ్, అంబేద్కర్ భవన్ జనచైతన్య రాజ/రూ అసోసియేషన్ సభ్యులు రంగుల ప్రవీణ్, గొడవర్తి సందీప్, ఉప్పరి సత్యనారయణ, సాయినాథ్, డాక్టర్. కళ్ళు ముసలయ్య, రాధిక, ప్రవీణ్ అబ్రహాం, బజార్ఘట్ దుర్గేశ్, ఎస్. వెంకటేష్, నర్సింహా, తుకారాం, జీ.రాజు, రాజేందర్, యేసు, దేవ ప్రసాద్, దస్తగిరి, ఎజాస్, గండయ్య, రాములు, శివప్రసాద్ నాయక్, కార్తిక్, రైల్వే రవి, జగదీష్, పెంటయ్య, ఆనంద్, నాంపల్లి రాజు, అనిల్ కుమార్ స్థానికవాసులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సైదేపూర్ చెరువు పునరుద్ధరణ పనులకు భూమి పూజ..పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16: సాత్నాల మండలంలోని సైదేపూర్ చెరువు పునరుద్ధరణ పనులకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2018 వరదల కారణంగా ఈ చెరువు తీవ్రంగా దెబ్బతిని, అప్పటి నుండి నీటి నిల్వలు లేకుండా నిరుపయోగంగా మారింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సైదేపూర్ చెరువు పునరుద్ధరణతో స్థానిక రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే లాండా సంగ్వి చెరువుకు సంబంధించిన చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ. 7 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. చెరువుల పునరుద్ధరణ, సంరక్షణ ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు నీటి వనరులు నిలకడగా ఉండేందుకు ఇది ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు. నాయకులు సంతోష్, సురేష్, రోహిదాస్,దినేష్, మహేష్ పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99

## -సమస్యల పరిష్కారానికి మండల స్థాయి గ్రామసభ

జైనూర్, ప్రజా దర్బార్ న్యూస్,ఏప్రిల్ 16: గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల మార్పులకు దారి తీస్తుందని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాత్ రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువెళితే, అధికారులు వాటిని కలెక్టర్ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను రూపొందిస్తారని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ గ్రామసభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచులు కొడవ ప్రకాష్, ఆత్రం తులసి,శంకర్,విటల్, బాహురావు,మడవి కౌసల్య, భీమ్రావు తదితరులు గ్రామాల సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా లోపాలు, తాగునీటి కొరత, అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం సరఫరా, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల అవసరం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిడివో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు సూచించిన సమస్యలను తీర్మానంగా రూపొందించి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఆడబీర్వావ్,పంచాయతీరాజ్ డీఈ ఫజల్ హక్,ఎంపీఓ శశికుమార్,సీనియర్ అసిస్టెంట్ మోహన్,ఈజీఎస్ ఏపీవో నగేష్,ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిరా,హౌసింగ్ ఏఈ సందీప్, విద్యుత్ శాఖ ఏఈ సాయి కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# కులగల సర్వే దేశానికి ఆదర్శం ఎస్సి , ఎస్టీ బీసీ లకు అధిక ప్రాధాన్యం. లక్ష్మారెడ్డి



ప్రజాదర్బార్. మహేశ్వరం ఏప్రిల్.. 16. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం. సామాజిక ఆర్థిక అసమానతలు తొలగించే ప్రయత్నం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం పై మహేశ్వరం ఇన్చార్జి కి చ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సామాజిక ఆర్థిక జనాభా ప్రకారం ఎస్సీ ఎస్టీ. బీసీ లు భవిష్యత్తులో రాజకీయ అవకాశాలు పెరుగుతాయని లక్ష్మారెడ్డి అన్నారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా చేపట్టాలని కోరారు నిపుణులు కమిటీ చేసిన సర్వే వివరాలు ప్రభుత్వం వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని లక్ష్మారెడ్డి అన్న అత్యధికంగా ఉన్న కులాలకు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కువ ఇస్తామని ఇప్పటికే బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దని ఆయన అన్నారు

# చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించకపోతే నిరాహార దీక్ష చేస్తా

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : పొట్ట చేత పట్టుకుని నగరానికి వచ్చిన నిరుపేదలపై రేవంత్ రెడ్డి సర్కారు పగ పట్టినట్టు వ్యవహరిస్తోందని.. కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్, బోరబండ, కే పి హెచ్ బి డివిజన్లో ప్రభుత్వ అధికారులు రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే నిరుపేదలపై తమ ప్రతాపం చూపడం ఎంతో బాధ కలిగిస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన కేపిహెచ్బి డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఇటీవల ఫుట్పాత్ లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులను తొలగించడం వారు మానసికంగా ఎంతో కృంగిపోవడంతో వారికి అండగా నిలబడేందుకు ఆ ప్రాంతాలను పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చాయి బండి, పళ్ళు, పువ్వులు, భోజనాలు అమ్ముకునేవాళ్లు ఉన్నారు అని వాళ్ళ బతుకుదెరువు అదేనని వారికి కుటుంబాలు ఉంటాయని కనీసం మానవత్వం లేకుండా ప్రత్యామ్నాయం కూడా చూపకుండా అర్ధాంతరంగా వారిని నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడితే పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడం తప్ప సరైన న్యాయం వారికి జరగడంలేదని గతంలో ఐడియల్ చెరువు అభివృద్ధి విషయంలో అక్కడ చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించామని గుర్తు చేశారు. కానీ నేడు ఆ భరోసా ఈ నిరుపేదలకు రావడం లేదని అన్నారు.. ఎవరైతే కాంగ్రెస్ నాయకులు ఉంటారో వారికి సంబంధించిన వ్యక్తులను కొనసాగించడం, ఇతరులను తొలగించడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేదలకు ప్రత్యామ్నాయ మార్గం చూపించకపోతే జిహెచ్ఎంసి కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తానని ఎట్టి పరిస్థితుల్లో నిరుపేదలను కాపాడాలని వారికి అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చిరు వ్యాపారులు పాల్గొన్నారు



# కౌటాలలో హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహణ.



కౌటాల, ఏప్రిల్ 16 ప్రజాదర్బార్ కొమురం భీం జిల్లాలోని కౌటాల గ్రామంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం అత్యంత వైభవంగా, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూజ్య స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ 108 సద్గురు మహాదేవ్ స్వామీజీ (మహాదేవ్ ధర్మపీఠం, గుడిమెట్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామీజీ తన ఉపన్యాసంలో ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొంటూ, నైతిక విలువలు, సనాతన సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ శ్రీ కల్వగురి ప్రభు కుమార్ హిందూ సమాజం సంఘటితంగా ఉంటేనే దేశం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. మరియు గ్రామ సర్పంచ్ నక్క శంకర్ సహా పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ హిందూ సమ్మేళనం కౌటాల గ్రామంలో ఆధ్యాత్మిక స్ఫూర్తిని, సామాజిక ఐక్యతను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది.

# అగ్ని ప్రమాదాలను నివారించాలి

ములుగు, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్): ములుగు జిల్లా మార్కెట్ వీధిలో అగ్నిమాపక సేవా వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యుత్ కారణంగా సంభవించే అగ్ని ప్రమాదాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ వల్ల జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలకు ప్రత్యక్షంగా చూపించి తెలియజేశారు. అదేవిధంగా,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలు భద్రత విధానాల గురించి ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఎలక్ట్రిక్ అగ్ని ప్రమాదాలు, గ్యాస్ లీకేజ్ వల్ల కలిగే ప్రమాదాలను ఎలా నివారించాలి అనే విషయాలను సులభంగా అర్థమయ్యే విధంగా ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి, సిబ్బంది పాల్గొని ప్రజలకు విలువైన సూచనలు అందించారు. ప్రజలు చురుకుగా పాల్గొని అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# దీప్తిశ్రీ నగర్ కాలనీలో వాటర్ కూలర్ విరాళం -- మిరియాల ప్రీతమ్ సేవలకు ప్రశంసలు

చందానగర్, ప్రజాదర్బార్ ప్రతినిధి : దీప్తిశ్రీ నగర్ కాలనీ పార్క్‌లో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మిరియాల ప్రీతమ్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. వేసవి కాలంలో కాలనీ వాసులకు శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. కాలనీ అధ్యక్షుడు సీతారామయ్య చేతుల మీదుగా వాటర్ కూలర్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రాఘవరావు హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమానికి మహిళలు, యువత, పెద్దలు సహా కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, మిరియాల ప్రీతమ్ చేస్తున్న సేవలను కొనియాడారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఆయన చేసిన ఈ మంచి పనికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రకాష్ వర్మ, రీటా, సునీల్ రాజు, రాజు హనుమంతరావు, రవి, కవి రాజ్, సుమన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ వర్క్స్ డీజీఎం ను కలిసిన అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీవాసులు గత రెండు రోజులుగా అంజయ్య నగర్ కాలనీలో మంజీరా వాటర్ సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం మీద కాలనీవాసుల నీటి కష్టాలను చూసి అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోదల నర్సింహ్మా సాగర్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ విక్రం రెడ్డి ని కలవడం జరిగినది. గత రెండు రోజులుగా కాలనీలో పూర్తిగా నీటి సరఫరా ఆగిపోవడం జరిగిందని డీజీఎం దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అధికారులకు క్లుప్తంగా వివరించటం జరిగింది . గతంలో దాదాపు 20ఏళ్ల కింద పైప్ లైన్లను వేయటం జరిగిందని కొత్త పైప్ లైన్ వేయాలని డిజియం కు విన్నవించామని తెలిపారు . కొత్త పైపులైన్ శాంక్షన్ అయ్యేంతవరకు ఒక బూస్టర్ ని అమర్చవలసిందిగ మేనేజర్ ని కోరామని తెలిపారు . దీనికి మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ నెల రెండు నెలల్లో మీకు ఒక బూస్టర్ ని అమర్చడం జరుగుతుంది అని ఆయన తెలియజేయడం జరిగింది. డిజియం నరేందర్ రెడ్డి నీటి సరఫరా అంతరాయానికి కారణమును కాలనీవాసులకు తెలియజేసి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామని మాట ఇవ్వడం జరిగినది. నిరంతరంగా నీటి సరఫరా కొనసాగాడానికి తగిన చర్యలు తీసుకొని ఈ వేసవికాలము ముగిసే వరకు ఎలాంటి అవాంతరాలు జరగకుండా నీటి సరఫరా చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉడత ప్రవీణ్ గుప్తా, నాయకులు మన్యంకొండ సాగర్, సాగర్ చౌదరి, దిండి తిరుపతయ్య సాగర్, గడ్డపార రవీందర్ సాగర్, ఆంధ్ర శీను, రాము యాదవ్, వేలాద్రి, కృష్ణసాగర్, చిన్నసాగర్, సంగమేశ్వర్ గుప్తా, రవిగుప్తా, సుబేదా బేగం, కార్తీక్, యశ్వంత్, ప్రసాదు, రాజ్ కుమార్, బాలు సాగర్,అబ్బాస్, మల్లేష్, గణేష్ సాగర్, సూరరాజుసాగర్, డి సాయిబాబు సాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - బండి రమేష్

కూకట్ పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనా మేడ్చల్ జిల్లాలోనే కూకట్పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఇటీవల ఎంపిక చేయడం జరిగింది. ఇందులో పదవులు పొందిన వారందరినీ గురువారం కూకట్పల్లి పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని అభినందించారు. ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు ముందు ఉండాలని సూచించారు దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండి రమేష్ ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.




## ఈ బెర్రీలను ఎప్పుడైనా తిన్నారా..?

బెర్రీలు.. ఈ పండ్ల పేరు చెప్పగానే మనకు స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, బ్లూబెర్రీల వంటి పండ్లు గుర్తుకు వస్తాయి. కానీ బెర్రీల్లో ఇంకా అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో రొవాన్ బెర్రీలు కూడా ఒకటి. ఇవి చూసేందుకు చిన్నపాటి చెర్రీ పండ్ల మాదిరిగా ఉంటాయి. ఇవి మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలోనే లభిస్తాయి. రొవాన్ బెర్రీలను డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ విక్రయిస్తారు. అయితే రొవాన్ బెర్రీలలో పారాసోర్బిక్ యాసిడ్ ఉంటుంది. కనుక ఈ పండ్లను నేరుగా తినకూడదు. కాస్త ఉడకబెట్టి లేదా డ్రై ఫ్రూట్స్ రూపంలో తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లను నేరుగా తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుందని అంటున్నారు. ఇక రొవాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

దయాబెటిస్ ఉన్నవారికి వరం..: రొవాన్ బెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రొవాన్ బెర్రీలలో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గేలా చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆల్కహాల్‌కు చెందిన ఒక సమ్మేళనం. ఇది షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు రొవాన్ బెర్రీలను తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ బెర్రీలు తియ్యగా ఉన్నప్పటికీ వీటిల్లో ఉండే సార్బిటాల్ కారణంగా వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. కనుక దయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లను వరంగా చెప్పవచ్చు.

మలబద్ధకానికి ఔషధం..: రొవాన్ బెర్రీలు సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. రొవాన్ బెర్రీలలో ఫినోలిక్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. రొవాన్ బెర్రీలలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మన శరీరంలో చేరే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు నిర్మూలించబడతాయి. ముఖ్యంగా ఇ.కోలి వంటి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. దీంతో అనేక వ్యాధుల రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..: రొవాన్ బెర్రీలలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. లుటీన్ అధికంగా ఉంటుంది. దీని వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లుప్రవేశపెడుతున్నందుకు కృతజ్ఞతగా...

# ఘనంగా నారిశక్తి వందన్ పాదయాత్ర



చందానగర్, ప్రజాదర్బార్ ప్రతినిధి : బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి , జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారీశక్తిని గౌరవించే దేశమే నిజంగా అభివృద్ధి చెందుతుందని, కొన్ని ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలు మాత్రమే వినిపించాయని, కానీ అమలు చేయడానికి ధైర్యం చూపిన ఏకైక నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని, ఈ యావత్ మహిళా లోకానికి నిజమైన గౌరవం కల్పించారన్నారు, ఇది కేవలం ఒక చట్టం కాదని , కోట్లాది ఆడబిడ్డల ఆశలు, ఆకాంక్షలకు రూపమని, నారీ శక్తి వందన్ అధినియం భారత దేశ రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది అని అన్నారు, ఇప్పటివరకు పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14% మాత్రమే ఉండేదని, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 33% రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టమైన టైమ్‌లైన్ ఇచ్చిన ప్రభుత్వం ప్రప్రథమంగా ఇదేనన్నారు,ఈ బిల్లు ద్వారా లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచి దాదాపు 273 సీట్లు మహిళలకు కేటాయించేలా భారీ రిఫార్మ్ చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్ లో వాటా ఉండేలా ఈ చట్టం రూపుదిద్దుకుంటోందని, ఈ రిజర్వేషన్ 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని, అంటే ఇది తాత్కాలిక రాజకీయ నిర్ణయం కాదు, దీర్ఘకాలిక దిశ అని తెలిపారు,దేశవ్యాప్తంగా మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో క్వాలిటీ, పారదర్శకత పెరుగుతుందన్నారు, మహిళలు నిర్ణయాల్లో భాగమైతే కుటుంబం, సమాజం, దేశం మూడు స్థాయిల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు, మహిళలు చట్టసభల్లో ఉంటే.. మహిళలపై జరుగుతున్న నేరాలపై కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు పోలీస్ స్టేషన్లు, న్యాయ వ్యవస్థలో మహిళలకు న్యాయం త్వరగా అందే పరిస్థితి వస్తుందన్నారు, కాంగ్రెస్ 40 సంవత్సరాలుగా మహిళా సాధికారత గురించి ప్రగల్భాలు పలికి మహిళలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు, ఒక గిరిజన మహిళను మొట్ట మొదటిసారిగా రాష్ట్రపతిని చేసిన ఘనత నరేంద్ర మోదీ దిన, బీజేపీ ప్రభుత్వానిదని గుర్తుచేశారు, మహిళా సాధికారత కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమ్మాయిల చదువుల కోసం బేటీ బచావో, బేటీ పడావో, స్కిల్ ఇండియా, వారి భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి యోజన ,స్వచ్ఛ భారత్ మిషన్ తో 12 కోట్లకు పైగా గృహ మరుగుదొడ్లు ,2.53 లక్షల కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద దేశవ్యాప్తంగా సుమారు 9.6 కోట్లకు గ్యాస్ కనెక్షన్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కోట్లాది ఇళు ,,జన్ ధన్ యోజన, ముద్రా లోన్స్, స్టార్ట్-అప్ లతో కోట్లాది మహిళలు స్వయం ఉపాధి ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మూడు రంగాల్లో మహిళలను శక్తివంతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని , ఇప్పుడు దేశవ్యాప్తంగా జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పూర్తి స్థాయిలో రిజర్వేషన్ అమలు అవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు నిజమైన, గౌరవప్రదమైన అధికారాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి ,శ్రీనివాసరెడ్డి, రవీందర్రావు, వసంత్ యాదవ్, పద్మ, రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, లలిత రెడ్డి, విజయలక్ష్మి, కాంచన కృష్ణ, గోవర్ధన్ గౌడ్, జితేందర్ మహేష్ యాదవ్,గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మూడు కార్పొరేషన్ల పాలన ప్రారంభం

హైదరాబాద్, : హైదరాబాద్ మహానగర పరిధిలో వికేంద్రీకృత నగర పాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిని మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఫిబ్రవరి 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మార్చి 31 వరకు ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చులు, బిల్లుల చెల్లింపు వంటి అంశాలను జీహెచ్ఎంసీ ద్వారానే నిర్వహించారు. అయితే 2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం నేటి ప్రారంభం కావడంతో ఎవరికివారే పరిపాలన ప్రారంభించనున్నారు. ఆదాయం, ఖర్చులను సైతం ఎక్కడికక్కడే నిర్వహించనున్నారు.తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని 2,053 చదరపు కిలోమీటర్ల పరిధిని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ ఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)లను ఏర్పాటు చేసింది. మూడు కార్పొరేషన్ల విభజనలో భాగంగా 689 చదరపు కిలోమీటర్లతో 150 వార్డులతో కూడిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని ఏర్పాటు చేశారు. 70 లక్షల జనాభా ఉందని అధికారులు చెబుతున్నారు.ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, రాజేంద్రనగర్, గోల్కొండ, శంషాబాద్ జోన్లు ఉన్నాయి. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలోని 16 సర్కిళ్లు, 76 వార్డులతో కూడిన సైబరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)గా ఏర్పాటు చేశారు. ఈ కార్పొరేషన్ 613 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. 31.11లక్షల జనాభాఉంది. మల్కాజ్‌గిరి, ఉప్పల్,ఎల్బీనగర్ జోన్లలోని 14 సర్కిళ్లు, 74 వార్డులతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా ఏర్పాటు చేశారు. 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 32.52 లక్షల జనాభా ఉందని అధికారులు గుర్తించారు.జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో సుమారు 25లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్ మెంట్లు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వీటిలో సుమారు 20 లక్షల మంది మాత్రమే రెగ్యులర్‌గా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 31మార్చి రాత్రి 9 గంటల వరకు రూ.2,501 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు అధికారులు తెలిపారు. మరో రూ.50 కోట్లు వచ్చే అవకాశముందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం రూ.2,550 కోట్లకు పైగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూలయ్యే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేసుకుంటు న్నారు. బుధవారం నుంచి వసూలయ్యే వసూలు చేయనున్నారు.ప్రాపర్టీ ట్యాక్స్ సంబంధించి 2026-27 సంవత్సరానికి ముందస్తుగా చెల్లించి

# మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణాలు

## -పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని, ప్రతిఒక్కరూ నియమ, నిబంధనలు పాటించడంతో పాటు మైండ్సెట్ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్‌తో కలిసి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం వద్దు... పరిమితికి మించి వాహనాలు నడపొద్దని సూచించారు. వాహనదారుడు యాక్సిడెంట్కు గురైతే తానే కాకుండా కుటుంబాన్ని బాధపెట్టినవారవు తారన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తే మానవ రక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా మండలస్థాయిలో వివిధ శాఖల అధికారులు తమతమ శాఖలో జరుగుతున్న పనులు, చేపట్టే పనులను వివరించారు. అనంతరం వివిధ సంఘాల మహిళలు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మందా నాగరాజు, ఎంఈవో యదుసింహారాజు, ఎస్సైలు మేడా ప్రసాద్, నాగభిక్షం, మోరంపల్లిబంజర్ పీహెచ్సీ వైద్యులు నగేష్, ట్రాన్స్కో ఏఈ ఉపేందర్, ఇరిగేషన్ ఏఈ గణేష్నాయక్, పీఆర్ ఏఈ చక్రధరా చారి, భజన సతీష్కుమార్, ఆయా పంచాయతీల సర్పంచ్లు, కార్యదర్శులు, ఐకేపీ, ఆశా, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి...

## -గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా అనిల్ కుమార్..- అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు..- పాల్గొన్న 250 రిమ్స్ విద్యార్థులు..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16: ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా ఎలిమెట్ లు ధరించి ప్రమాదాల నివారణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమాలలో గురువారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో గల రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో రాష్ట్ర గ్రేహౌండ్స్, ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా. అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత అవసరమని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్లు, పోలీసులు "లైఫ్ సేవర్స్"గా పనిచేస్తూ ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. భారత్‌లో హత్యల కంటే రోడ్డు ప్రమాదాలే ఎక్కువగా జరుగుతున్నాయని, ముఖ్యంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన గాయాలు తగ్గి ప్రాణనష్టం నివారించవచ్చని, హెల్మెట్ లేకపోతే చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకపోవడం, "స్టాప్ -- లుక్ -- ప్రొసీడ్" నియమాన్ని అనుసరించడం, హైవేలపై ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో "ట్రిపుల్ ఈ ఫార్ములా" కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాల వల్ల కుటుంబాల బ్రెడ్ విన్నర్లు కోల్పోవడం సమాజానికి పెద్ద నష్టం అని తెలిపారు. ఈ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో 250 డాక్టర్స్, యూజీ విద్యార్థులు, పీజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 38 గ్రామాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాలనపై తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది జిల్లా పోలీసుల లక్ష్యం రోడ్డు ప్రమాదాలలో మరణాలను కనీసం 20% తగ్గించడం అని వెల్లడించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం మంచి కార్యక్రమమని, ఈ సందర్భంగా 25 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరిగిందనీ,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, అందరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పిల్లలతో ప్రయాణిస్తున్న ఇద్దరు వాహనదారులకు వారి పిల్లల కోసం ప్రత్యేకంగా పిల్లల హెల్మెట్లను అందజేసి, వాహనంపై ఉన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్, పరిపాలన అడిషనల్ ఎస్పీ పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, డాక్టర్స్, పట్టణ సీఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు అవివేకం

## -బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు చేయడం అవివేకమని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం అని, దేశ అత్యున్నత పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించి రాష్ట్రపతి గెజిట్ విడుదల చేసిన పవిత్ర ప్రక్రియను బ్రిటీష్ వారు మత ప్రాతిపదికన చేసిన దేశ విభజనతో పోల్చడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ అజ్ఞానానికి..తెలంగాణ పట్ల ఆయనకు ఉన్న వివక్షాపూరిత ఆలోచనా ధోరణికి అద్దం పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని, దశాబ్దాల పోరాటం మూలంగా తెలంగాణ సాక్షాత్కరించిందని, తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 9 మంది కాంగ్రెస్ ఎంపీలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను వెంటనే ఖండించాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినందుకు బీజేపీ ఎంపీ, బీజేపీ పార్టీ తక్షణం క్షమాపణ చెప్పాలన్నారు.



# నాటుసారా విక్రేతలపై కేసులునమోదు

## -16లీటర్ల నాటుసారా స్వాధీనం

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 16: నాటుసారా విక్రయిస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేసి 16లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం గురువారం తెలిపారు. జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ పర్యవేక్షణలో సీఐ రహీమున్నీసాబేగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాటుసారా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 16 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నాటుసారా, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు అల్లూరి సీతారామరాజు, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావాలి

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలోని కమ్యూనిటీ హాల్లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా శిక్షణ అందిస్తున్న ఖార్డు సంస్థ అధినేత సుమన్ మల్లాది దంపతులును అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించి ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశానికి మంచి పేరు తీసుకురావడమే కాకుండా ప్రపంచ స్థాయిలో తమ సత్తా చాటుతున్నారని కొనియాడారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్నానంతరం ప్రశంసా పత్రంతో పాటు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. అనంతరం చరబండ రాజు నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్డు సంస్థ వారు ఏర్పాటు చేసిన సైన్స్ లాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలతో పాటు పెద్దలు కూడా టెక్నాలజీ తెలుసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. నేడు విద్యార్థులను కూడా తల్లిదండ్రులు శాస్త్ర సాంకేతిక రంగాలు, క్రీడల్లో పిల్లలకు ఎలాంటి నైపుణ్యం ఉందో గుర్తించి అందులోనే వారిని ప్రోత్సహిస్తే దేశానికే కాక ప్రపంచానికే వెన్నుముకగా నిలుస్తారని అనడంలో సందేహం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కార్డ్ సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మదులత మల్లాది, సంస్థ సభ్యులు లక్ష్మణ్, ఖాజా, మహిళలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ట్రాఫిక్ నియమాలు పాటించండి సురక్షితంగా ప్రయాణించండి

## తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్

మునిపల్లి, ఏప్రిల్ 16 ప్రజాదర్బార్ రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ పేర్కొన్నారు. ప్రజాపాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో వోక్సెన్ యూనివర్సిటీ లో అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఈ కార్యక్రమంలో విద్యార్థులను కేవలం పాల్గొనేవారిగా కాకుండా మార్పుకు కారకులుగా తీర్చిదిద్దే దిశగా దృష్టి పెట్టాలన్నారు. అలాగే రాష్ట్రంలో రోడ్డు మరణాలను తగ్గించడంలో ఇది ప్రభావం చూపుతుందని, అందుకు హెల్మెట్ వినియోగం, అన్ని సీట్లలో సీట్ బెల్ట్ తప్పనిసరి చేయడం, డ్రైవింగ్ సమయంలో అలసట, దృష్టి చెదరింపులను నివారించడం కీలకమని సూచించారు. ముఖ్యంగా గోల్డెన్ అవర్‌లో సీపీఆర్ వంటి ప్రాణరక్షణ




చర్యలపై అవగాహన పెంపొందితే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని, బాధ్యతాయుత పౌరులే రోడ్డు భద్రతకు మూలమన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజుకు సుమారు 370 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తెలంగాణలో రోజుకు సగటున 18 మంది మరణిస్తున్నారని, ద్విచక్ర వాహన ప్రమాదాలు, హైవే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. హెల్మెట్ లేకపోవడం, వేగం, నిర్లక్ష్యం వంటి కారణాలు ప్రధానంగా కనిపిస్తున్నాయన్నారు. 'అరైవ్ అలైవ్' ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరేలా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంల భాగంగా రోడ్డు భద్రత ప్రమాణం చేయించడం, విద్యార్థుల అధ్యయన నివేదిక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భద్రతా సందేశాలను చేరవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వోక్సెన్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అభిజిత్ శిరోద్కర్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ సీఐ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి 'హిందూ ధర్మ సమ్మేళనం' ఆహ్వానం



పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:పరకాల పట్టణంలో ఈ నెల 28న నిర్వహించనున్న భారీ 'హిందూ ధర్మ సమ్మేళనానికి'ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఆహ్వానం పలికారు. గురువారం హనుమకొండలోని ఆయన నివాసంలో పరకాల పట్టణ హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రతినిధులు చల్లా ధర్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మ సమ్మేళన సమితి సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసి,కార్యక్రమ విశేషాలను వివరించారు. పరకాల పట్టణంలోని పశువుల సంత ఆవరణలో జరగనున్న ఈ సమ్మేళనానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రతినిధులు, సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్లమెంటు నియోజకవర్గం వర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

తొర్రూరు ఆర్.సి ఇంచార్జ్ ఎన్ పుష్ప ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): కేంద్రంలోని మోదీ సర్కార్ తీసుకొస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులో జరిగిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలలో వివక్షతతో చూసే విధశీమంగా ఉందని అన్నారు. ఫెడరల్ స్ఫూర్తి కి పూర్తిగా విఘాతం కలుగుతుందని గుత్తాధిపత్యం ఏర్పడి సహజ నాయ సూత్రాలను తుంగలో తొక్కిక్కుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత భారత రాజ్యాంగంలో 131 వ అధికరణను సవరించి ఎంపిక చేయనున్నారని ఇది దక్షిణాది రాష్ట్రాలకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. జనాభా నియంత్రణలో ఉత్తరాది రాష్ట్రాల కంటే చైతన్యవంతంగా దక్షిణాది రాష్ట్రాలు అమలు చేసిన కారణంగా జనాభా లెక్కల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలలో 38.1% నుండి 48.1% వరకు పెరగగా దక్షిణాది రాష్ట్రాలలో 24.3 నుండి 20.7కు తగ్గుతుందని అన్నారు. 50 శాతం పార్లమెంట్ స్థానాల పెంపు గంపగుత్తగా అనేది కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు ఆలోచనలోని భాగమని ఆయన అన్నారు. ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు నిధులు కేటాయించే విషయంలో ఇప్పటికే వివక్షత కొనసాగుతుందని చర్చ నేపథ్యంలో పార్లమెంట్లు సీట్ల కేటాయింపులో అదే వ్యత్యాసం కొనసాగుతుందన్నారు.

## -జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డా. మువ్వా రామారావు.

హాలియా (ప్రతినిధి)ఏప్రిల్ 16(ప్రజాదర్బార్):- ఈనెల 24న నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధి అంగడి బజార్లో గల హాలియా పబ్లిక్ స్కూల్ నందు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ప్రదర్శించ బడుతున్న బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని హాలియా చుట్టుపక్క గ్రామాల ప్రజలంతా చూసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. గురువారం స్థానిక హాలియా పబ్లిక్ స్కూల్లో పోస్టర్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని బోధనలు సర్వ మానవాళికి ఉపయోగపడతాయని నాటకంలో అనేక సన్నివేశాలు ఎంతగానో ఆకట్టుకుంటాయని అన్నారు. వివిధ ప్రజా సంఘాలు విద్యార్థి మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నాటకాన్ని చూడాలని కోరారు. కార్యక్రమం లో కవి రచయిత మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్,కన్వీనర్లు కందుకూరి సుదర్శన్, జన విజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి, కవి గాయకులు కంచి శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు మద్దిమడుగు కిషోర్, ఎంఆర్పీఎస్ హాలియా నాయకులు గార్లపాటి ప్రసాద్, పెద్దవూర ఎమ్మార్పీఎస్ నాయకులు ఆడెపు నాగార్జున, గార్లపాటి శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు నామ లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, హాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్ చెరువపల్లి ముత్యాలు, మాజీ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి,పట్టణ సీనియర్ ప్రెస్ నాయకులు టీన్యూస్ రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ల సంఘం అధ్యక్షులు ఎలీషా, త్రిపురారం




మండలం ప్రముఖులు చిత్రం నరేష్, శ్రీకాంత్, హాలియా పట్టణ ప్రముఖులు శివ,ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేశ్వర్లు, నాటిక ప్రచార కమిటీ హాలియా సభ్యులు మేదరి కిరణ్ కుమార్, ఆడెపు శివకుమార్, యాచారం రాము హాలియా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 16:రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'రోడ్డు భద్రత అవగాహన' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు.కేవలం చట్టాలు సరిపోవని, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, రెవెన్యూ, రవాణా, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు, రోడ్లు-భవనాల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాహన డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, సి.పి.ఆర్ పై శిక్షణ

## డ్రైవర్లే ప్రాణదాతలు... వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకండి.

## ఐ.జి కె. రమేష్ నాయుడు.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): డ్రైవర్లే ప్రాణదాతలని వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ఐ జి కే రమేష్ నాయుడు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం సందర్భంగా ఆరైవ్ అలైవ్ లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్స్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహన డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ మరియు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మొత్తం సుమారు 1000 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రోడ్డు భద్రత అండ్ రైల్వేస్ ఐజీ కె. రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐజీ కి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. కేసముద్రం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఐఏఎస్ మరియు ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి ఎలా సమర్థవంతంగా అమలు చేస్తున్నారో ఫోటోల ద్వారా వివరించారు. అనంతరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల వీడియోలను అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రదర్శించి, ప్రాణాల విలువ మరియు ప్రమాదాలకు దారితీసే పొరపాట్లపై అవగాహన కల్పించారు. తొర్రూరు సీఐ గణేష్ మాట్లాడుతూ సురక్షిత డ్రైవింగ్ విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని తప్పుల గురించి వివరించగా, మోటార్ వాహన ఇన్స్పెక్టర్ సాయి చరణ్ గారు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం, వాహన పత్రాల నిర్వహణ, వంపుల్లో మరియు సూటి రహదారుల్లో పాటించాల్సిన వేగ పరిమితులు, వాహన నియంత్రణపై అన్ని వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ డ్రైవర్లు ఎల్లప్పుడూ అత్యవసర నంబర్లు కలిగి ఉండాలని సూచిస్తూ, ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పేర్కొంటూ ఆ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహన డ్రైవర్లు కేవలం ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేవారే కాకుండా ప్రమాదాల సమయంలో ముందుగా స్పందించే ప్రాణదాతలని తెలిపారు. ప్రతి డ్రైవర్‌కు సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, తెలియనివారు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్ని వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించడం, అలాగే సీపీఆర్ శిక్షణ ఇవ్వడం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐజీ కె. రమేష్ నాయుడు, ఐపీఎస్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రోడ్డు ప్రమాదాల విషయంలో దేశంలో 8వ స్థానంలో ఉందని తెలిపారు. రోజుకు సుమారు 70 మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంటూ, దాని ప్రభావాన్ని నెలవారీ, వార్షిక స్థాయిలో వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నివారించాలని, అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రతి వాహన డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రాణ నష్టం తగ్గుతుందని అన్నారు. తన అనుభవాలను పంచుకుంటూ అన్ని వర్గాల డ్రైవర్లు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# "ప్రజా దర్బార్" కథనానికి స్పందించిన అధికారులు... అక్రమ డాంబర్ ప్లాంట్‌పై కదిలిన యంత్రాంగం!

పర్వతగిరి, (ప్రజాదర్బార్), ఏప్రిల్ 16: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ముంజలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని నర్రెంగ తండా శివారులో ఏర్పాటు చేసిన డాంబర్ ప్లాంట్ వ్యవహారం రోజురోజుకు వేడెక్కుతోంది. అనుమతులు లేకుండానే ప్లాంట్ ఏర్పాటు జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో "జనావాసాల మధ్య అక్రమ డాంబర్ ప్లాంట్ బహిర్గతం?" అనే శీర్షికతో ప్రచురితమైన ప్రజా దర్బార్ దినపత్రిక కథనం మండలవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కథనంపై స్పందించిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ ప్రారంభించినట్లు సమాచారం. అయితే, పరిశీలనకు వెళ్లిన అధికారులకు ప్లాంట్ నిర్వాహకులు అందుబాటులో లేకపోవడం గమనార్హం.

"మా దృష్టికి వచ్చింది... విచారణలో నిజాలు వెలుగులోకి వస్తాయి"

–కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత మాట్లాడుతూ డాంబర్ ప్లాంట్ ఏర్పాటు విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తమ కార్యాలయానికి ఎలాంటి ముందస్తు సమాచారం లేదని, గతంలో ఎవరైనా అనుమతులు ఇచ్చారా అన్నదానిపై పరిశీలిస్తున్నామని చెప్పారు. తమ పరిధిలో మాత్రం ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. త్వరలోనే శాఖ అధికారులను క్షేత్రస్థాయికి పంపించి నివేదిక సేకరిస్తామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా డాంబర్ ప్లాంట్ ఏర్పాటు జరిగితే అది పూర్తిగా చట్ట విరుద్ధమని అన్నారు. సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

"పర్మిషన్లు లేవు... నోటీసులు జారీ చేశాం"

–గ్రామపంచాయతీ కార్యదర్శి స్వర్ణ వెల్లడిస్తూ సదరు ప్లాంట్‌కు సంబంధించి తమ వద్ద ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. ఇప్పటికే నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజల ఆందోళన కొనసాగుతోంది జనావాసాల మధ్య ప్లాంట్ ఏర్పాటుతో గిరిజన ప్రజల్లో ఆందోళన నెలకొంది. కాలుష్య ప్రభావం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, వెంటనే ప్లాంట్‌ను నిలిపివేసి చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వివిధ శాఖల స్పందనలతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా చట్టవిరుద్ధంగా ఏర్పాటైన ప్లాంట్‌పై కఠిన చర్యలు తీసుకుని గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. నోటీసులు అందించే సమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజా ప్రతినిధులు మరియు ఇతరులు హాజరైనట్లు సమాచారం.



# పర్వతగిరిలో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

పర్వతగిరి, (ప్రజాదర్బార్), ఏప్రిల్ 16: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీతలు బిర్రు మహేందర్ మాదిగ, కందికట్ల విజయ్ మాదిగలను ఘనంగా సత్కరించారు.

ఇటీవల ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన దళిత రత్న అవార్డు ప్రధానోత్సవ వేడుకల్లో వీరు అవార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పూలమాలలు, శాలువాలతో ఇరువురిని సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ధర్మయ్య మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగిలి బాబు మాదిగ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాసాని యాకోబు మాదిగ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తూ, ఎస్సీ వర్గీకరణ (ఏబీసీడీ) కోసం కృషి చేసిన నేతలకు ఈ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన ఉద్యమం దళితుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక సేవలను ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ప్రదానం చేయడం

ఆనందదాయకమని తెలిపారు. అవార్డు గ్రహీతలను శాలువాలతో సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగిలి భాస్కర్ మాదిగ, హర్షం దర్గా స్వామి మాదిగ, బొట్ల వెంకన్న మాదిగ, ఏనుగల్ గ్రామానికి చెందిన జాంబవ కుల సంఘ పెద్ద మాసాని రమేష్ మాదిగ, ఇమ్మడి అశోక్ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మాసాని ప్రదీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయి:అడిషనల్ ఎస్పీ సదానందం

ములుగు,ఏప్రిల్ 16(ప్రజాదర్బార్):నిర్లక్ష్యం వహించకు, ప్రమాదం కొనితెచ్చుకోకు అని జిల్లా అడిషనల్ ఎస్పీ సదానందం వాహనదారులకు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 150 మందికి పైగా ఆటో, లారీ డ్రైవర్లు, ఇతర వాహనదారులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు



దారితీస్తాయని హెచ్చరించారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే సిగ్నల్స్, సైన్ బోర్డులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేశారు. కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ కిషోర్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. సురేష్, ఎస్సైలు ఉపేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు..



దేవరకద్ర ఏప్రిల్ 16 ప్రజా దర్బార్ దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం నందు గురువారం ఉదయం హుండీ లెక్కింపు చేయగా 2,71,562/-రూపాయలు ( అక్షరాల రెండు లక్షల డెబ్బయ్ ఒక్క వెయ్యి అయిదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే ) వచ్చినవి ఇట్టి కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారులు దేవస్థానంఈఓ పెరుమళ్ల కోమాల్, ఏసీ ఆఫీస్ నుంచి వచ్చిన అధికారి జె శేఖర్ రెడ్డి ఈవో ఓ ఆలయ అధికారి శ్రీనివాసులు గౌడ్ దేవస్థానం చైర్మన్ బీసు నరసింహారెడ్డి మరియు ధర్మకర్తలు వడ్ల వెంకటయ్య చారి బీరప్ప ఉషనయ్య మరియు అర్చకులు ఎం నాగరాజు స్వామి ఎం నాగభూషణ్ స్వామి భక్తులు శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి సేవ గ్రూప్ మహిళా సేవా పరులు భక్తులు పాల్గొన్నారు.

## నేడు (ఏప్రిల్ 17) న జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ జిల్లాకు రాక

మహబూబ్ నగర్, ఏప్రిల్ 16(ప్రజా దర్బార్):జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ మహబూబ్ నగర్ జిల్లా కు రానున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మహబూబ్నగర్ రూరల్ మండలం లాల్యా నాయక్ తండ, రామ్ నాయక్ తండా, తన్వాడ మండలం గిరిజన గ్రామాలలో పర్యటన ఉంటుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం శత్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటల కు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## నాచారం వి ఎస్ టి కాలనీ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

– నాచారం, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్) నాచారం డివిజన్ వి ఎస్ టి కాలనీ రేణుక ఎల్లమ్మ గుడి ముందున్న రెండు వీధుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల కొరకు సుమారు రెండు సంవత్సరాల క్రితం 20 లక్షల రూపాయల నిధులు మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మంజూరు చేయించడం జరిగింది. డ్రైనేజీ సమస్యలు ఉండటం వల్ల సిమెంటు రోడ్లు ప్రారంభించలేకపోయాము డ్రైనేజీలు మంజూరు కాకపోవడంతో మంజూరైన నిధులు సంవత్సరం పూర్తి అవడంతో నిధులు తిరిగి వెనక్కి వెళ్లడం జరిగింది. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో రెండు వీధుల్లో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు: కే. శ్రీనివాస్ రెడ్డి

శామీర్ పెట, ఏప్రిల్16 (ప్రజాదర్బార్): రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల అభ్యర్థన మేరకు జీవో 252లో అవసరమైన సవరణలు చేసి త్వరలో అమలు చేస్తామని పేర్కొన్నారు.గురువారంమేడ్చల్ జిల్లా శామీర్ పెట లోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, జర్నలిజంతో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులను గుర్తించి అడ్డుకోవాల్సిన బాధ్యత యూనియన్‌లదేనని అన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్డులు జారీ చేస్తామని, పెద్ద పత్రికలతో పాటు డెస్క్ సబ్ ఎడిటర్లకు కూడా అక్రెడిటేషన్ కల్పిస్తామని చెప్పారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టుల అంశంపై సబ్ కమిటీ ఏర్పాటు చేసి, వారి నివేదిక మేరకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వైద్య




సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడినట్టు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల మహాసభలను మే 15లోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతో పాటు 29 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. ఇంకా ఈ సమావేశంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ మాజీద్, జాతీయ ఉపాధ్యక్షులు వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, కే సత్యనారాయణ, అజిత, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. రాములు, కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు,రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, గుండ్రాతి మధు గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.బాల్ రాజ్ గౌడ్, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, ఉమ్మడి శామీర్ పెట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు అందుకున్న కొండాపూర్ వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్ గుండ్ల శంకర్

శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : ఈ నెల 14 వ తేదీన రవీంద్ర భారతి లోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు కో చైర్మెన్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కొండాపూర్ వాటర్ వర్క్స్ లో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఉద్యోగి గుండ్ల శంకర్ దళితరత్న అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కో చైర్మెన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లి బిల్లీ మహేందర్ లు గుండ్ల శంకర్ అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారికి మెమెంటోను అందజేశారు. చేస్తున్న వృత్తిలో లో కూడా సేవాభావం తో పని చేస్తున్న శంకర్ ను పలువురు ప్రముఖులు ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు జి. చెన్నయ్య పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండ్ల శంకర్ మాట్లాడుతూ నేను విధులు నిర్వహిస్తున్న వాటర్ వర్క్స్ లో కూడా ప్రజలకి అతిముఖ్యం అయిన నీటిసరఫరా లో కూడా సేవాభావంతో పనిచేశానని దానికి ఈ దళితరత్న అవార్డు పురస్కారం ను అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ పెద్దలకి, నా వృత్తిలో నాకు ఈ అవార్డు పురస్కారం రావడానికి సహకారం అందించిన వాటర్ వర్క్స్ అధికారులకి, సిబ్బంది హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.



# ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించేందుకే “అరైవ్ అలైవ్”:తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి

## - ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పట్టణం చంద్ర గార్డెన్స్ లో పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన డిజిపి:రాష్ట్రంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం





(ప్రజాదర్బార్/మహబూబునగర్)ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడేందుకే అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం చంద్ర గార్డెన్స్ లో పోలీస్ శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన”అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) శివధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న” అరైవ్ అలైవ్” కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు భద్రత నియమాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం “అరైవ్ అలైవ్ “ కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి రోడ్డు భద్రత నియమాలపై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించి విజయవంతం చేయాలని డిజిపి పిలుపునిచ్చారు. గత సంవత్సరం రాష్ట్రంలో 800 మంది హత్యలకు గురై ప్రాణాలు కోల్పోతే, అంతకు పదిరెట్లు దాదాపు 7500 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారని డిజిపి తెలిపారు. వీటిలో ముఖ్యంగా 70% మంది ద్విచక్ర వాహనదారులు అలాగే 30% మంది కాలినడకన పోయే వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారు ఎక్కువగా 10- 15 సంవత్సరాల నుండి 45-50 సంవత్సరాల వయసు కలవారు ఎక్కువగా ఉన్నారని అన్నారు. వీరంతా వారి కుటుంబాలకు ఆధారమైన వారని, అలాగే దేశానికి ఎంతో విలువైన సంపద అని, వారిని రోడ్డు ప్రమాదాలలో కోల్పోవడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా చిహ్నాభిన్నం కావడమే కాకుండా, దేశానికి కూడా ఎంతో నష్టం అని డీజీపీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించి స్ట్రాప్ బిగించుకోవాలని, కారు నడిపేవారు సీటు బెల్టును తూచా తప్పకుండా వేసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకోవని, ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ మితిమీరిన వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడిపి తమ విలువైన ప్రాణాలనే కాకుండా తోటి ప్రజల ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతతో మెలగాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు వారి తల్లిదండ్రులకు, స్నేహితులకు, బంధువులకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ వేసుకోవాలని, అలాగే కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ వేసుకోవాలని గుర్తుచేయాలని అన్నారు. 18 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలు, విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో కూడా వాహనాలు నడప రాదని, 18 ఏళ్లు నిండిన తర్వాత లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేవాడు, వెనక కూర్చునే వాడు, చిన్నపిల్లలు అందరూ హెల్మెట్ కచ్చితంగా ధరించి సురక్షితంగా ప్రయాణించి వారి గమ్యస్థానానికి చేరుకోవాలని డిజిపి అన్నారు. భారీ వాహనాలు నడిపే లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ముఖ్యంగా రహదారులపై వెళ్లేటప్పుడు భారీ వాహనాలు ఎడమవైపు నడవాలని అన్నారు. రాత్రి వేళల్లో హెడ్ లైట్ ల వెలుతురును తగ్గించాలని, ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది కలగకుండా లైట్ ఫోకస్ తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఈ “అరైవ్ అలైవ్ “ కార్యక్రమాన్ని పల్లెల నుండి పట్టణాల దాకా విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు పెట్టి పల్లె ప్రజలకు రోడ్డు భద్రత నియమాల మీద అవగాహన కల్పించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. మహబూబ్ నగర్ జిల్లాలో కూడా జాతీయ రహదారులు ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 167 , మీద ఎక్కువ వాహనాల రద్దీ ఉండటం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని డి జి పి తెలిపారు. వీటిని నివారించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తూ ఉండని దీనికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరినట్లు, జడ్చర్ల పట్టణంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఒక రూరల్ పోలీస్ స్టేషన్, ఒక మహిళా పోలీస్ స్టేషన్, ఒక సిసిఎస్ పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని డీజీపీ అన్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ లు రూపొందించిన పోస్టర్, స్టిక్కర్లను ఆవిష్కరించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసు శాఖ, రవాణా శాఖ, విద్యాశాఖ జిల్లా యంత్రాంగం అలాగే ప్రజా ప్రతినిధులు అందరు కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని జడ్చర్ల పట్టణంలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిబంధనలను అతిక్రమించి ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అందుకే ప్రజలకు, ముఖ్యంగా తన పార్టీ కార్యకర్తలకు, యువతకు, రోడ్డు భద్రత నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. ముఖ్యంగా జడ్చర్ల గుండా ఎన్. హెచ్ 44, ఎన్ హెచ్ 167, జాతీయ రహదారులు ఉన్నందున ఎక్కువ వాహనాల రద్దీ ఉన్నదని, ట్రాఫిక్ జామ్ తరచూ జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జడ్చర్లలో ఒక బైపాస్ రోడ్డును త్వరలోనే నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జడ్చర్లలో ఒక రూరల్ పోలీస్ స్టేషన్ ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బిజెపిని కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కొలువులు సాధించాలని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సైడ్ బోర్డులను ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడం, అలాగే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై, కారు నడిపేవారు సీట్ బెల్ట్ వేసుకోవడంపై మితిమీరిన వేగం నివారణపై, మద్యం తాగి వాహనాలను నడుపుద్దని నినాదాలతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వారి ప్రాణాలను కాపాడుకొని సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో అతితెలవల్ల జరిగే మరణాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అలాగే ఇతరులకు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించేటట్టు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ జిల్లాలో రహదారులపై ఇప్పటిదాకా 26 బ్లాక్ స్పాట్లను గుర్తించామని తెలిపారు. ఈ ప్రాంతాలలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున అక్కడ సైన్ బోర్డులను భారీకేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి, జోగులాంబ డిఐజి చౌహాన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి జిల్లా పోలీసు శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాండ్లను సందర్శించి, ఉచిత డ్రైవింగ్ లైసెన్సు, ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ శాఖల నుండి వచ్చిన విద్యార్థులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చివరగా 29 సంవత్సరాలుగా డ్రైవింగ్ వృత్తిలో ఉండి ఒక్క బస్సు ప్రమాదం కూడా లేకుండా బస్సులను నడిపిన ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లను డిజిపి సన్మానించి ప్రశంస పత్రాన్ని అందించారు.